

# నిషాదం

***'Mo' - Nishadam***

*First Edition : December 2010*

*Copies - 500*

*Published by : Viri Volumes*
*#32-13-53/7B, Journalists' Colony, Vijayawada - 10, Cell : 9346736726*

*Printed at Sri Sri Printers, Arundelpet, Vijayawada - 520 002,*
*Cell : 9490634849*

*Available at Navodaya Publishers, Vijayawada - 2*

*Navodaya Book House, Kachiguda, Hyderabad*

*All branches of Visalandhra Book House*

*e book : www.kinige.com*

***© Vegunta Mohan Prasad***
*# 303 Rise'n'View Apts., Rd No. 3,*
*Banjara Hills, Hyderabad - 34*

*Cover Painting :* ***Bendre,*** *Courtesy : 'Misimi'*

*Cover Design : Giridhar*

***₹ 100 /-   $ 10***



# విషాదం



# నిషాదాలు


*ఆరున్నొక్కరాగం* - *సీతారాం* 7
*ఆధునిక కవితానేపథ్యం* - *మో* 21
నేరాన్వేషణ 31
ఆహ్వానం 33
పురానవం 35
హిందోళనారాగం 37
స్వర్గాదపి 39
ప్రత్యామ్నాయాలు 42
ఊదాదీపం 45
నేను 46
ఆ కవి 47
ప్రాణం 48
ఊయల 49
ద్రోహి 50
విద్రోహి 51
అంచున 52
ఓ ఆనందక్షణాన 54
వికలాంగాలు 56
ఉర్దూ అక్షరాలు 59
ద్వీపంలో దీపం 61
ఇంట్లోంచి ఒంట్లోకి 63
మరోదారి 65
వీడ్కోలు గీతం 66
ఇక పునర్నిర్మాణం 73
శాంతంగా 77
లోలాలోలం 80
రెండు ఉన్మాదాలు 83
కవుల భూగోళం 84
ఒక కానుక 89
మూడు జ్ఞానాలు 90
ఏ పాపం 91
పంద్రాగస్టు ప్రమాదానుమానం 94
ఓ ప్రయాణం 97
శ్రీనగర్‌లో 99
దృశ్యాదృశ్యాలు 102
లోపలి సంభాషణ 104
ఫెలిన్నీ నడిపించిన గాయాలు 108
ప్రాణాయామ 110

క్లుప్తంగా 112
గుప్తంగా 116
స్టీఫెన్‌హాకింగ్ గాడ్ 119
దయాహీన నదులు 121
విచారణం 123
రాష్ట్రకీడుడు 126
జాగర్త 128
ప్రజాస్వామ్యం 129
ఆరోపించుకొన్న లోపాలు 131
రెండు గళాలకొకటే హారం 133
సౌందర్యం 135
రిక్కీ 136
శబ్ద స్పర్శ 138
దిద్దుకోవాలి మళ్ళీ 139
లాటిన్ అమెరికా 141
ఆస్పత్రిలో అర్ధరాత్రి 143
వెళ్ళిరావాలోసారి 144
అజ్ఞాతం 146
యానం 148
కృష్ణబిలం 150
హేల 155
కనపడుటలేదు 157
జౌరం 158
సిరా 160
అహమిక 165
సరదాగా 167
S/o మాణిక్యం 169
స్వప్న శకలాలు 171
అనన్వయాలు 173
నాటకాంతాన 175
శబ్దాలూ దృశ్యాలూ 177
ఎంపిక 179
అతివాస్తవాలు 180
ఏది న్యాయం 182
చివరి చర్య 184
చివరాహరికి 186

# ఆరున్నొక్క రాగం

'**కవిత్వం** భాష యొక్క భాష' అని నిర్వచించాడు 'మో'. కవిత్వం ఉభయ సంధ్యల భాష అని సాంధ్యభాషా ప్రవర్తకుడైన ఆధునిక అనుభవ వాద తెలుగు కవి 'మో' రాసిన **నిషాదం** ఇప్పుడు మీ చేతుల్లో ఉంది. ఎట్టకేలకు చిట్ట చివరకు ఇలా నిషాదిస్తున్నాడు. ఇవి భయద నిషాద, విషా, నిషా(?) గీతాలు. ఇదంతా ఒక నిర్నిద్ర గానం.

ప్రస్తుతమందరమూ ఒక విచిత్ర సందర్భంలో ఉన్నాం. భాష, సందర్భం, స్థలం, కాలం, స్వీయత్వం అన్నీ అసహజమైపోయాయి. అవి వాటి వాటి సహజ స్వభావాలను పోగొట్టుకున్నాయి. ప్రపంచంతోటి భాషకున్న పారదర్శక సంబంధాన్ని భాష కోల్పోయింది. ఇక అది ఎంత మాత్రమూ independent reality ని ఎకాఎకిగా సూచించలేకపోతోంది. ప్రస్తుతం భాషా సంకేతాలు అవి సూచించాల్సినవి లేకుండానే రిక్తంగా, తిక్తంగా, వ్యతిరిక్తంగా ప్రవహిస్తున్నాయి. ప్రజల్లానే కవులు కూడా సంకేతిస్తున్నారు. సమస్త దృగ్విషయాల మధ్య ఉండే తేడాలు, హద్దులు అన్నీ మసకబారాయి.

ఇటువంటి అసమయ సందర్భాన "Poetry puts language in a state of emergence" అని Gaston Bachelord నిర్వచించినట్లుగా కొత్త భాషతో, సరికొత్త పదబంధాలతో, కొత్త వాక్య విన్యాసంతో కవిత్వవ్యాకరణం మార్చుకుని వచ్చేశాడు 'మో'. కొత్త భాషోద్భవం ఇది. తన సమకాలిక కవులు తమ తమ రాజకీయ దృక్పథాలను, భావజాలాలను వొదిలిపెట్టి ఒక తాత్విక చింతనలోకి, సంవేదనల్లోకి యానిస్తూ ఉండగా, 'మో' మాత్రం సామాజిక, రాజకీయార్థిక,

సాంస్కృతిక చింతనలోకి ఒక అవలోకితేశ్వరుడిలా, ఆగంతకుడిలా అవతరించాడు. ఎందుకంటే "మసిబారిన మనోఫలకంపై / వసివాడిన బాల్యపు హసితం / మళ్ళీ దిద్దుకోడానికి / మరో అక్షరమాల కావాలిక" అని ఆక్రోశిస్తున్నాడు. ఈ అమాయకపు పాల పన్నుల గీతాలు నునులేత శోకాన్ని శ్లోకాలను దీర్ఘశ్రుతిలో, తీవ్ర స్వరంలో పలుకుతున్నాయి. "భాషని కడుక్కుంటాం గానీ / బాష్పాల్ని తుడుచుకోలేం" అంటున్నాడు 'మో'. అవి ఈ కాలం చెక్కిళ్ల మీద, ఆయా స్థలాల్లో తరచుగా లోపలికీ, బయటకూ జారుతూనే ఉంటాయి. తడియారని కన్గవ, పొడియారిన నోటితో బుద్ధుడి పునరాగమనం కోసం ఆ 'వృద్ధ భూపతి'లాగా నుంచునే ఉంటాం కాలం అంచున మనం.

ఈ **నిషాదం**లో ఇంచుమించు 71 కవితలున్నాయి.ప్రపంచీకరణ, ఆర్థిక సరళీకరణ క్రమం మొదలై రెండు దశాబ్దాలు ముగిసాయి. రెండో దశాబ్దంలో తెలుగు సమాజ సంక్షోభం మొత్తం ఈ సంపుటిలో ఉంది.

ఒక దశాబ్ది కవిత్వాన్ని **నిషాదం**గా సంపుటీకరించాడు. ఇది విషాదంలా కూడా వినపడుతుంది. అయితే "పురందర దాసు ముందు / పొగులుతున్న భీమ్‌సేన్ జోషి" అని కొంచెం కీ లాంటి క్లూ ఇచ్చినప్పుడు మాత్రం సంగీతంలోని నిషాదం అంటున్నాడని అనుకోవాలి. గానకళకు పునాది సప్త స్వరాలు. అందులో నిషాదం సప్తమ స్వరం. ఏనుగు ఘీంకారమే నిషాదంగా జనించిందని **గాన కళాబోధిని** వివరిస్తోంది. కవిత్వ కళాబోధిని మనకెటూ లేదు కనుక సంగీత శాస్త్ర పరిభాషా పదాన్ని కవిత్వానికి అన్వయించుకోవటం కొత్తే. సప్త స్వరాలలో రిషభ, గాంధార, మధ్యమ, దైవత, నిషాదాలకు రెండేసి భేదాలుంటాయి. వీటిని వికృతి స్వరాలంటారని గా.క.బో అంటోంది. షడ్జమ, పంచమ స్వరాలకు వికృతి భేదం లేదు కనుక అవి ప్రకృతి స్వరాలు.

కవి ఏమంటున్నాడు? నేను వికృతి స్వరంలో పాడుతున్నాను ఈ సమాజ వికృతాన్ని, దుష్కృతాన్ని, దుష్కృత్యాన్ని, దురాగతాన్ని, దుర్మార్గాన్ని అని.

నిజానికి వికృతి భేదం కలిగిన స్వరాలలో క్రింది స్వరానికి కోమలమని, పైదానికి తీవ్రమని పేర్లు. యూరోపియన్ సంగీతంలో తక్కువ స్వరాన్ని 'ఫ్లాట్ నోట్' అని, పై స్వరాన్ని 'షార్ప్‌నోట్' అని వ్యవహరిస్తారట. నిషాదం కనుక తీవ్రం అని, తీవ్రాతి తీవ్రం అని ఒక సూచన చేస్తున్నాడు. ద్వాదశ స్వర

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=120**